# TELUGU COMMUNITY ASSOCIATION

తెలుగు జన సంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)

Established 1974 Religious Worship No. 77711

Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK

Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk

## Ugadi 2011 Newsletter

Ugadi is the Telugu New Year and marks the beginning of the Sri Khara Nama Samvatsar, Chaitra Shuddha Padyami. This year Ugadi falls on Monday, 4th April 2011.

Also on this day the Vasantha Navarathrulu will start. Devalayam Sri Alivelu Manga Padmavathi Sametha Sri Venkateswara Swami varulaku & Durga Deviki, special poojas will be performed

Sri Rama Navami will fall on Tuesday, 12th April 2011.

To celebrate all the events Sri Sita Rama Kalyanam will be performed on Sunday 10th April 2011. Poojas will commence 10:00am followed by panchanga sravanam for the forthcoming year.

Devotees are requested to attend the temple to celebrate these festivals.

**Other News**

Due to the increase in the day to day running costs of the temple, the additional fees to bringing a priest from India etc, the committee had decided to increase the membership costs by £1 extra per month to alleviate issues in the current financial climate. After maintaining the membership fee for several years the new membership cost will be £5 per month, which means £60 per year.

We will be hoping for you continued help and support to run the association. Many have already given generous donations; it is our heartfelt thanks you have given.

The increase was discussed with many members. If anyone wishes to discuss further, please can you put your comments in writing addressed to the committee

If you wish to learn Telugu, a reminder to everyone a free school is run for our members, every Saturday and Sunday between 4:00pm and 6:00pm.

Also for anyone who wishes to learn English, this class is run every Saturday 12:30pm to 2:30pm.

Anyone who wishes to learn Telugu or English can do so. There are no age limits; you are never too old to learn.

Please remember the temple is running with your participation and your membership subscriptions and donations. Every penny of your donation is valuable to our temple.

Yours sincerely,

The committee

# TELUGU COMMUNITY ASSOCIATION
# తెలుగు జన సంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం శ్రీ లక్ష్మిగణాదిపతయేనమ

## ఉగాది 2011 వార్త

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీఖర నామ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి తెలుగు సంవత్సరాది దివి 04/04/2011 వ తేది సోమవారం అయినది అదేరోజున వసంత నవరాత్రులు ప్రారంభం కావున దేవాలయంలో శ్రీ అలివేలుమంగా ,పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకు , దుర్గాదేవికి విశేష పూజలు నిర్వహించబడును. భక్తుల వీలును దృష్టిలో వుంచుకుని ఈ పండుగను దివి 10/04/2011 తేదీ ఆదివారం నిర్వహించు చున్నాము ఈ రోజున 10:00am గంటలకు పూజ నీరాజన మంత్ర పుష్పములు అనంతరం పంచాంగ శ్రవణం జరుగును కావున భక్తులందరూ విచ్చేసి స్వామీ అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినడిగా కోరుచున్నాము.

**శ్రీ రామ నవమి**

దివి 12/04/2011 తేదీ మం గళవారం అయినది_భక్తుల వీలును దృష్టిలో వుంచుకుని పురోహితుల సలహాతో ఈ పండుగను దివి 10/04/2011 తేదీ ఆదివారం నిర్వహించుచున్నాము శ్రీ సీతారామ కల్యాణం ఉదయం 10:00am గంటలకు ప్రారంబించబడును. కావున భక్తులు అందరు ఈ కల్యాణం తిలకించి తరించవలసినదిగా కోరుచున్నాము.

**గమనిక**

గడిచిన చాల సంవత్సరాలుగా మెంబర్షిప్ నెలకి నాలుగు పౌండ్లు గానే వున్నది. మనదేవాలయంలో పూజారిని రప్పించడానికి పీజులు అధికం కావడం బిల్లులు పెరగడం వగైరా విషయాలని దృష్టిలో వుంచి చర్చించి ఈ సంవత్సరచందా నెలకి ఒక పౌండు పెంచవలెనని కార్యనిర్వాహక వర్గం వారు నిర్ణయించినారు. అనగా ఇకనుంచి నెలకి ఐదుపౌండ్లు చొప్పున సంవత్సర చందా దారులు సంవత్సరానికి అరవై పౌండ్లు చెల్లించ వలెనని కోరుచున్నాము. మీ అందరి సహకారంతో నడుపుచున్న మన తెలుగు కమ్యూనిటి అసోషి ఏషన్ అభివృద్ధి చెందాలని ఎందరో దాతలు విరాళాలిచ్చి వున్నారు వారందరికీ మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుచున్నాము . ఈ మెంబర్షిప్ నెలకి ఒక పౌండు పెరుగుదలగురించి చాలా మంది సభ్యులతో ఆలోచింఛి ఈ నిర్ణయం తీసుకున్నాము దీని గురించి ఎవరైనా చర్చించాలనుకుంటే దయవుంచి కార్యనిర్వాహకవర్గానికి వుత్తరం వ్రాయమని కోరుచున్నాము.

తెలుగు నేర్చుకునే వారికోసం ప్రతి శనివారం మరియూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలనుండి ఆరు గంటలవరకు స్కూలు నడుపుచున్నాము. ఇంగ్లీషు నేర్చుకునే వారికి ప్రతి శనివారం మద్యాహ్నం పన్నెండున్నర నుంచి రెండున్నర గంటల వరకూ స్కూలు నడుపుచున్నాము

తెలుగుగాని ఇంగ్లీషు గాని నేర్చుకునే ఆసక్తి వున్న వారికి వయసుతో నిమిత్తం లేదని మనవి చేస్తున్నాము .

ఇట్లు

కార్యనిర్వాహకవర్గం